పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (ఆం.ప్ర)
MISSION FOR ELIMINATION OF POVERTY IN MUNICIPAL AREAS
Department of Municipal Administration & Urban Development, GoAP

శ్రీ పి.చిన్న తాతయ్య,
మిషన్ డైరెక్టర్,
ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ,
గుంటూరు - 522004

అన్ని జిల్లాల పథక సంచాలకులు,
G.V.M.C. పథక సంచాలకులు మరియు
V.M.C. ప్రాజెక్ట్ అధికారి వారికి

**లెటరు. నెం. 03/ మెప్మా / డిజిటల్ లిటరసీ, తేది.02 /02/2017**

అయ్యా!

విషయము: - ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, గుంటూరు – మహిళా సంఘ సభ్యులకు నగదు రహిత లావాదేవీలు మరియు డిజిటల్ లిటరసీ పైన శిక్షణ కార్యక్రమము – గురించి

సూచికలు: - 1). జి.వో. ఆర్.టి. నెం. 595 / ప్లానింగ్ (XIV) డిపార్టుమెంటు, తేది: 02-12-2016

2). జి.వో. ఆర్.టి. నెం. 595 / ప్లానింగ్ (XIV) డిపార్టుమెంటు, తేది: 03-12-2016

3). లెటర్. నెం. నిల్, మార్గ్ వారి నుండి స్వీకరించిన తేది: 01/02/2017.

***

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశానుసారము భారత ప్రభుత్వ పథకం అయిన నేషనల్ డిజిటల్ లిటరసి మిషన్ (NDLM) స్కీంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి పట్టణ మహిళా సంఘ సభ్యురాలికి నగదు రహిత లావాదేవీలు మరియు డిజిటల్ లిటరసీ పైన శిక్షణ ఇప్పించవలసిన అవశ్యకత ఉంది. అందులో భాగంగా శిక్షణ నిమిత్తం NDLM స్కీంలో గుర్తింపు పొందిన MARG అనే స్వచ్ఛంద సంస్థతో కలసి మెప్మా లక్ష మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు నగదు రహిత లావాదేవీలు మరియు డిజిటల్ లిటరసీ పైన శిక్షణ ఇచ్చుటకు నిర్ణయించడమైనది.

కావున రాష్ట్రంలోని అన్ని జిల్లాల పథక సంచాలకులు మరియు ప్రాజెక్ట్ అధికారి, V.M.C. వారికి తెలియజేయడమేమనగా మీ జిల్లాలోని పట్టణ మహిళా సంఘములోని ప్రతి సభ్యురాలికి నగదు రహిత లావాదేవీలు మరియు డిజిటల్ లిటరసి శిక్షణ ఇప్పించుట కొరకు సంఘ సభ్యుల యొక్క వివరాలు (ఆధార్

కార్డు, రేషన్ కార్డు మరియు పాస్ పోర్ట్ సైజు ఫోటో) CO / RP ల ద్వార సేకరించి తేది: 10/02/2017 లోగా MARG ప్రతినిధికి అందజేయగలరు. అంతేకాకుండా ఉచిత శిక్షణ నిమిత్తం పట్టణములోని జీవనోపాధుల కేంద్రము / సామాజిక భవనము / ఖాళీగా ఉన్న ప్రభుత్వ పాటశాలలను గుర్తించి MARG వారికి అప్పగించిన యెడల వారు శిక్షణకు కావలసిన ఏర్పాట్లు చేసుకోన గలరు. ఈ కార్యక్రమము కొరకు ప్రతి RP కనీసం 100 మంది సంఘ సభ్యులను గుర్తించి వారి శిక్షణ పూర్తయి సర్టిఫికేట్ వచ్చు నంతవరకు పూర్తి బాధ్యత వహించే విధంగా చర్యలు తీసుకోన గలరు. పూర్తి బాధ్యత వహించిన ప్రతి RP కి ఒక్కొక్క సభ్యురాలికి రూ. 30/- చొప్పున శిక్షణ సంస్థ అయిన MARG ద్వారా ఇప్పించ గలరు.

అదేవిధంగా, ఈ లేఖ ప్రతిని మీ జిల్లాలోని స్లమ్ స్థాయి సమాఖ్య ప్రతినిధులకు, పట్టణ స్థాయి సమాఖ్య ప్రతినిధులకు మరియు మునిసిపల్ కమీషనర్ లకు తప్పనిసరిగా అందే విధంగా చర్యలు తీసుకోన గలరు.

ఇట్లు,

మిషన్ డైరెక్టర్, మెప్మా

2.2.2017

నఖలు మేనేజింగ్ డైరెక్టర్, మార్గ్, విద్యా నగర్, గుంటూరు వారికి.